ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.07-07-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూ కాశ్మీర్లోని పెహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని బ్రెజిల్ లో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో బ్రిక్స్ నాయకులు ఖండించారు.
2. అంతర్జాతీయ సహకారానికి బహుళపక్ష ప్రపంచంలో సమానత్వం కోసం బ్రిక్స్ ఒక శక్తిగా వ్యవహరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. చత్తీస్గడ్, తూర్పు మధ్యప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, బీదర్ లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. లండన్ లో జరుగుతున్న వింబుల్డన్ టెన్నిస్ పోటీల్లో పురుషుల డబుల్స్ విభాగంలో మన దేశానికి చెందిన యుకి బాంబ్రి అమెరికాకు చెందిన రాబర్ట్ గెలోవతో కలిసి మూడవ రౌండ్ లో ఈ రోజు ఆడతారు.

------------------------

**BRICS SUMMIT**

జమ్మూ కాశ్మీర్లోని పెహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని బ్రెజిల్ లో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో నాయకులు ఖండించారు. సరిహద్దు ఆవల నుంచి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఆర్థిక వనరులు సమకూర్చడం, ఆశ్రయం కల్పించడంతో సహా అన్ని రకాల కార్యకలాపాలపై సమిష్టిగా పోరాటం జరిపేందుకు కృతనిశ్చయంతో ఉన్నట్టు బ్రిక్స్ నాయకుల ప్రకటనలో పేర్కొన్నారు. ఉగ్రవాదం పట్ల జీరో టోలరెన్స్ ఉండాలని ఉగ్రవాదం పై పోరాటంలో ద్వంద్వ ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని కూడా నాయకత్వ ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి భద్రతల పైన జరిగిన సదస్సులో ఉగ్రవాదం అంశాన్ని ప్రస్తావించారు. సభ్య

దేశాలు పెహల్గాం ఉగ్రవాద దాడిని ఖండించినందుకు మన దేశం పట్ల సంఘీభావం ప్రకటించినందుకు నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలియజేశారు.

**NSD**

---------------------------

**PM – BRICKS**

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో భాగంగా బహుళపక్ష వాదాన్ని బలపరచడం, ఆర్థిక వ్యవహారాలు, కృత్రిమ మేధస్సు అనే అంశంపై జరిగిన ఔట్ రిచ్ సదస్సులో ప్రధానమంత్రి పాల్గొన్నారు. అంతర్జాతీయ సహకారానికి బహుళపక్ష ప్రపంచంలో సమానత్వం కోసం బ్రిక్స్ ఒక శక్తిగా వ్యవహరించాలని, సుదీర్ఘకాలం పాటు ఆర్థిక సుస్థిరత ఉండేలాగా చూసేందుకు డిమాండ్ ఆధారిత పైఖరి అనుసరించాలని నరేంద్ర మోదీ చెప్పారు. వ్యవసాయ జీవ సాంకేతిక పరిజ్ఞానం డిజిటల్ విద్య మొదలైన రంగాల్లో భారత్ చేపట్టిన పథకాల గురించి సదస్సులో వివరించారు. కృత్రిమ మేథ విషయంలో బాధ్యతాయుతమైన పాలన నిర్వహణ ఉండాలని అంటూ వచ్చే ఏడాది భారత్ లో జరగనున్న ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు రావాల్సిందిగా బ్రిక్స్ సభ్య దేశాల నాయకులకు ఆహ్వానించారు. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంను రియో డి జనీరో లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి కలుసుకున్నారు. భారత మలేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం, రక్షణ, ఉగ్రవాదం పై పోరాటం, విద్య, వాణిజ్యం, పెట్టుబడి, ఔషధ రంగాల్లో భాగస్వామ్యం గురించి ఇద్దరు నాయకులు చర్చించారు క్యూబా అధ్యక్షుడిని కూడా నరేంద్ర మోదీ కలుసుకున్నారు.

**NSD**

---------------------------

**MEA BRICS**

వేగంగా మారుతున్న ప్రపంచ పరిణామాల నేపథ్యంలో రెండు రోజుల బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం గణనీయమైన ప్రాముఖ్యతను సంతరించుకుందని కేంద్ర ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము

రవి అన్నారు. రియో డి జనీరోలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వచ్చే ఏడాది భారత్ బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపట్టనున్నందున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన మరింత ప్రాముఖ్యతను సంతరించుకుందని అన్నారు. 20వ శతాబ్దపు ప్రపంచ సంస్థలకు 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోవడానికి తగినంత సామర్థ్యం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారని, అందువల్ల బహుపాక్షిక సంస్థలను సంస్కరించడం ప్రాముఖ్యతను గురించి ఆయన వివరించారు.

**NSD**

---------------------------

**TRUMP- BRICS TARIFF**

ఇదిలా ఉండగా బ్రిక్స్ కూటమి అమెరికా వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని హెచ్చరిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూటమిలో భాగమైన దేశాలపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తామని హెచ్చరించారు. బ్రెజిల్, చైనా, సౌతాఫ్రికా, భారత్ తో కూడిన బ్రిక్స్ కూటమి చేసిన విమర్శలకు సంపందిస్తూ ట్రంప్ ఈ హెచ్చరిక జారీ చేశారు. ఇదిలా ఉండగా వివిధ దేశాలపై తాము విధించిన కొత్త టారిఫ్ గురించిన లేఖలు ఈ రోజు ఆయా దేశాలకు పంపుతామని బుధవారం నాడు తాము విధించిన 90 రోజుల విరామం ముగుస్తుందని ట్రంప్ చెప్పారు.

**NSD**

---------------------------

**BIHAR CLASHES**

బీహార్ లోని కటీహార్ జిల్లాలో నిన్న రాత్రి ఒక మతపరమైన ఊరేగింపు సందర్భంగా ఘర్షణలు జరిగిన అనంతరం పరిస్థితి ఇప్పుడు అదుపులో ఉంది. ఆ ప్రాంతంలో అదనపు పోలీస్ బలగాలను మోహరించినట్లు పూర్ణియా రేంజ్ డీఐజీ ప్రమోద్ కుమార్ మండల్ తెలియచేశారు. కటీహార్ నగర ప్రాంతంలో భద్రతా సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తున్నాయి. మత

సామరస్యం పాటించవలసిందిగా ప్రజలను కోరుతూ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మీనా శాంతి సామరస్యాలకు భంగం కలిగించేవారిపై కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

**NSD**

---------------------------

**BIHAR – VAISHNAW**

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు బీహార్ లో పర్యటిస్తారు. సమస్తిపూర్ జిల్లాలో కర్పూరి గ్రామ రైల్వే స్టేషన్లో 17 కోట్ల రూపాయలు విలువ చేసే నిర్మాణం ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. రైల్వే మంత్రి 3 కోట్ల 30 లక్షల రూపాయల ఖర్చుతో కర్పూరి గ్రామ స్టేషన్ అభివృద్ధికి శంకుస్థాపన చేస్తారని ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామనాథ ఠాకూర్ మొదలైన వారు హాజరవుతారని తూర్పు మధ్య రైల్వే తెలియజేసింది.

**NSD**

---------------------------

**AMARNATH YATRA**

వార్షిక అమర్నాథ్ యాత్ర కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య కొనసాగుతోంది 8 వేల 605 మంది యాత్రికులతో కూడిన 6వ బృందం ఈ ఉదయం భగవతీ నగర్ యాత్రి నివాస్ బేస్ క్యాంప్ నుంచి కాశ్మీర్ లోయలో ఉన్న పవిత్ర గుహలయం వైపు బయలుదేరింది 372 వాహనాల్లో ఈ తెల్లవారుజామున ఈ యాత్రికులు బయలుదేరారు. వారిలో 6 వేల 486 మంది పురుషులు, 1826 మంది మహిళలు 42 మంది పిల్లలు 216 మంది సాధువులు 35 మంది సాత్విలు ఉన్నారు.

**NSD**

---------------------------

**Texas floods**

అమెరికాలోని టెక్సాస్ లో వచ్చిన ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య 80 కి పెరిగింది. వారిలో 28 మంది పిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆచూకీ లేకుండా పోయినా 11 మంది బాలికల కోసం గాలింపు కొనసాగుతోంది. గౌడలూప్ నది వద్ద క్యాంప్ మిస్టిక్ అనే వేసవి శిబిరంలో పాల్గొంటున్న ఈ పిల్లలు కుండపోత వర్షం సమయంలో నది ఉప్పొంగి ప్రవహించడంతో కొట్టుకొని పోయినట్లు అనుమానిస్తున్నారు.

**NSD**

---------------------------

**DAY WIMBELDON - BHAMBRI**

లండన్ లో జరుగుతున్న వింబుల్డన్ టెన్నిస్ పోటీల్లో పురుషుల డబుల్స్ విభాగంలో మన దేశానికి చెందిన యుకి బాంబ్రి అమెరికాకు చెందిన రాబర్ట్ గెలోవతో కలిసి మూడవ రౌండ్ లో ఈ రోజు ఆడతారు. ప్రస్తుతం వింబుల్డన్ పోటీలో మిగిలిన ఏకైక భారతీయుడు యుకి బాంబ్రీ మరోపక్క క్రితం సారి ఛాంపియన్ కార్లోస్ ఆల్కరస్ అరీనా సభలింక క్వాటర్ ఫైనల్స్ కి చేరుకున్నారు.

**NSD**

---------------------------

**IMD WEATHER**

దేశ రాజధాని ఢిల్లీలో ఈ తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. చత్తీస్గడ్, తూర్పు మధ్యప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, బీదర్ లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయువ్య భారత దేశంలో ఉత్తరాఖండ్, గుజరాత్, గోవా, ఒడిశా, మధ్యప్రదేశ్, కోస్తా కర్ణాటక, ఉత్తరప్రదేశ్ లో ఈరోజు ఉరుములు,మెరుపులతో కూడిన ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

ఇదిలా ఉండగా హిమాచల్ ప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రజలకు కొంత ఊరట లభించింది. రాష్ట్రంలో వాతావరణం మొత్తం మీద పొడిగా ఉంది. అయితే ఈ రోజు అనేక చోట్ల భారీ వర్షాలు కూరుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మండీ జిల్లాలో జూన్ 30 వ తేదీన ఆకస్మిక వర్షాలు వరదల వల్ల 14 మంది మరణించారు. 31 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. అనేక చోట్ల ఆస్తులు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

**NSD**

---------------------------

**ISRAEL-HAMAS TALKS**

ఇజ్రాయిల్ కి హమాస్ కి మధ్య పరోక్ష కాల్పుల విరమణ చర్చలు ఖతార్లో ప్రారంభమయ్యాయి. 60 రోజుల పాటు కాల్పుల విరమణ జరపాలని పదిమంది ఇజ్రాయిల్ బందీలను ఐదు దశలుగా విడుదల చేయాలని 18 మంది మృతదేహాలను అప్పగించాలని ఇజ్రాయిల్లో జైళ్ళలో ఉన్న పాలస్తీనాకు చెందిన ఖైదీలను విడుదల చేయాలి అన్న షరతులతో ఈ చర్చలు జరుగుతున్నాయి. మరోపక్క అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో చర్చలు జరిపేందుకు ఇజ్రాయిల్ ప్రధానమంత్రి వాషింగ్టన్ బయలుదేరి వెళుతున్నారు.

**NSD**

---------------------------

In a significant move 'the Leaders declaration' at the ongoing BRICS Summit in Rio de Janeiro in Brazil has condemned in the strongest terms the terrorist attack in Jammu and Kashmir of April 22, which killed 26 people. The BRICS leaders have reaffirmed their commitment to combat terrorism in all its forms and manifestations, including the cross border movement of terrorists, terrorism financing and safe havens. It has urged to ensure zero tolerance for terrorism and reject double standards in countering terrorism. More from our correspondent:

**[V/C - SUDHINDRA BRICS SUMMIT - 43 SECS]**

**<><><>**

Prime Minister Narendra Modi has said that there should be no hesitation in imposing sanctions against terrorists. He said, victims and supporters of terrorism can not be weighed on the same scale. Addressing the the session on Peace and Security at the BRICS Summit in Brazil, Mr Modi said, terrorism has emerged as the most serious challenge to the humanity today. He said, the terrorist attack in Pahalgam on 22nd April was a direct attack on the soul, identity and dignity of India. The Prime Minister said, if any country supports terrorism directly or indirectly, it will have to to pay the price for it. He said, BRICS member countries must speak out as a group in one voice against terrorism and its supporters. Mr Modi said, condemnation of terrorism must be our principle not a mere convenience.

**<><><>**

Prime Minister Narendra Modi today met with Malaysian counterpart Anwar Ibrahim on the sidelines of the 17th BRICS Summit in Rio de Janeiro, Brazil. Both leaders reviewed progress in various areas of India-Malaysia 'Comprehensive Strategic Partnership', including defence, counter terrorism, education, trade and investment and pharma. The two leaders also discussed India-ASEAN partnership. Mr Modi thanked Mr Ibrahim for his strong condemnation of the terrorist attack in Pahalgam.Mr Modi also met President of Cuba Miguel Diaz-Canel Bermudez on the sidelines of the Summit. Both leaders exchanged views on various facets of India-Cuba relationship including in the areas of economic cooperation, biotechnology, pharma, Ayurveda and traditional medicine, Digital Public Infrastructure and UPI, disaster management and capacity building.

**<><><>**

Economic Relations Secretary Dammu Ravi has said that the two-day BRICS summit assumes significant importance in the context of the fast-changing global developments. Briefing media in Rio De Janeiro, Mr Ravi said Prime Minister Narendra Modi's visit assumes added importance as India will be taking over the chair of BRICS next year. He added that Prime Minister Modi reiterated that the global organisations of the 20th century lacked the capacity to deal with the challenges of the 21st century and therefore he underscored the importance of reforming the multilateral organisations.

**<><><>**

Under strict security arrangements another batch of 8605 pilgrims, that is the 6th batch from Jammu, left Bhagwati Nagar Yatri Niwas base camp for the Kashmir valley to perform pilgrimage to Amarnath Cave Shrine. The pilgrims left the base camp in a cavalcade of 372 vehicles early this morning.

**TRUMP- BRICS TARIFF**

US President Donald Trump has warned that his Administration will impose an additional ten percent tariff on countries aligning themselves what he termed as anti-American policies of the BRICS. In a social media post, he said there will be no exceptions to this policy. Trump's remarks came after the BRICS, a grouping of Brazil, China, South Africa and India condemned the increase in tariffs by the US. In its meeting in Brazil, the grouping also condemned the recent US and Israeli attacks on Iran.

Meanwhile, Trump has announced that US tariff letters and deals with various countries from around the world will be delivered starting today. The Trump administration's 90-day pause on higher duties is set to expire on Wednesday.

**MN DP-II 07.07.2025**

**DAY WIMBELDON - BHAMBRI**

In Wimbledon Tennis, India’s Yuki Bhambri, alongside American partner Robert Galloway will play in the third round of the men’s doubles in London today. Bhambri is the only Indian player still in contention.

Meanwhile, defending champion Carlos Alcaraz staged a thrilling comeback to defeat Andrey Rublev and advance to the Wimbledon quarterfinals, while women's top seed Aryna Sabalenka continued her dominant run with a straight-sets victory over Elise Mertens. Alcaraz dropped the first set against the 14th-seeded Rublev but showcased his trademark resilience, rallying to win 6-7, 6-3, 6-4, 6-4.

**<><><>CB/UNI/DIWAKER/1146**